

జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాధవరం కాంతా రావు, వినోద్‌కుమార్ గౌడ్



మోతీనగర్‌లో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



ఓల్డుబోయినపల్లి డివిజన్ బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతియాదవ్

ఘనంగా తెలంగాణ విమోచన వేడుకలు



మూసాపేటలోని పాఠశాలలో విమోచన దినోత్సవంలో పాల్గొన్న ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు యోగేశ్ ప్రభు, కరస్పాండెంట్ శ్రీనివాస్



హైదర్‌నగర్ నుంచి పరేడ్ గ్రౌండ్ సభకు తరలివెళ్తున్న బీజేపీ శ్రేణులు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవానికి ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు హాజరయ్యారు. ధనలక్ష్మీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే పోరాడి, నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోగా, ఎంఐఎంకు కొమ్ముకాసినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గోపీ, శేఖర్, సూరిబాబు, వెంకటరమణ, ప్రేమ్, లక్ష్మీ, రఘురాం, గుప్తా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్‌లో..

నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజునే తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నామని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేట డివిజన్‌లోని మోతీనగర్ వార్డు కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ.. రజాకార్లు తెలంగాణ ఆడపడుచుల మానప్రాణాలతో చెలగాటమాడారని, బతుకమ్మ వంటి పండగలలో మహిళలను అవమానించారన్నారు. అలాంటి నిరంకుశ పాలన నుంచి సెప్టెంబరు 17న విముక్తి పొందామని గుర్తుచేశారు.

విమోచన వేడుకలకు తరలిన బీజేపీ శ్రేణులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవాలకు హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎస్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణాకు మాత్రం నిజాం రాచరికం నుంచి విముక్తి లభించలేదన్నారు. రజాకర్ల దాష్టికానికి తెలంగాణ మొత్తం శవాల గుట్టలుగా మారిందన్నారు. ఆ సమయంలో అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ప్రారంభించి నిజాం నియంత పాలన నుంచి విముక్తి కలిగించారన్నారు.

కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో..

కూకట్‌పల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ చొరవతో నిజాం పాలన నుంచి విముక్తి పొందిన రోజును విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నామని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతరావు అన్నారు కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు నాయినినేని సూర్యప్రకాశ్ జాతీయజెండాను ఎగురవేశారు.

వైభవంగా ప్రజాపాలన దినోత్సవం



జేఎన్‌టీయూలో జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న వీసీ, చిత్రంలో రెక్టార్, రిజిస్ట్రార్ తదితరులు



కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజాపాలన వేడుకల్లో పాల్గొన్న ఎస్‌ఈ చిన్నారెడ్డి, జంట సర్కిళ్ల డీసీలు తదితరులు



కూకట్‌పల్లి జలమండలి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన జనరల్ మేనేజర్ హరిశంకర్



భరత్‌నగర్ కాలనీ మార్కెట్ యార్డు వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పారెడ్డి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జేఎన్‌టీయూలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, వైస్‌చాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం యూనివర్సిటీ ఆచార్యులను, విద్యార్థులను ఉద్దేశించి వీసీ మాట్లాడుతూ.. దేశంలోనే ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయంగా జేఎన్‌టీయూహెచ్.. విద్యార్థుల శ్రేయస్సుకు కట్టుబడి ఉందని, రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని ఆచార్యులకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. పోలీసు చర్య ద్వారా ఇండియన్ యూనియన్‌లో తెలంగాణ విలీనం కావడం చారిత్రక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన త్యాగధనులను ఎల్లప్పుడూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 'ప్రజా పాలన' అంటే అందరికీ విద్య, సమాన అవకాశాలు, పారదర్శకత, సమ్మిళితత్వమే అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు, వర్సిటీ డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం, ఆర్టీఏ ప్రాంతీయ కార్యాలయం, జలమండలి కార్యాలయాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తన కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం నాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన దశకు పరివర్తనం చెందిన రోజున ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, రమేష్, గోపాల్, క్యాటరింగ్ శ్రీను, లింగం పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటయ్య



కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో ఆర్టీఏ ప్రాంతీయ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న ఎంవీఐ శ్రీనుబాబు తదితరులు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

బాలానగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ 75వ పుట్టిన రోజు వేడుకలను ఓల్డుబోయినపల్లి డివిజన్ బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఓల్డుబోయినపల్లి శివాలయంలో ఏనుగుల తిరుపతియాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు రమేష్, రామలింగాచారి, హరిబాబు, ఉమాపతి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఓల్డుబోయినపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నేత మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి ప్రధాని మోదీ అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కూకట్‌పల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి రవీందర్‌రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ఆహ్వానం మేరకు ఆయన మోదీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి బీజేపీ రోడ్డులో దొడ్డపునేని రాజేష్ (35), అనూష నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి 9 గంటలకు భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి భోజనం చేశాడు. అదే సమయంలో ఆర్థిక ఇబ్బందుల గురించి బాధపడ్డాడు. భోజనం అనంతరం పడుకునేందుకు గదిలోకి వెళ్లాడు. కల్ట్‌ఫిట్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న రాజేష్‌కు బుధవారం సెలవు. రేపు బయటకు వెళ్దామని చెప్పేందుకు భార్య డోర్ కొట్టినా తీయలేదు. ఇంట్లోనే ఉన్న తన సోదరుడి సహాయంతో డోర్‌ను బలవంతంగా తెరవగా రాజేష్ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ జీఆర్‌టీ జ్యువెలర్స్ వద్ద సుమారు 30 సంవత్సరాల వయసున్న వ్యక్తి మృతి చెంది ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 21, వంకాయ 23, బెండకాయ 38, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 40, కాకరకాయ 31, బీరకాయ 41, క్యాబేజీ 17, బీన్స్ 45, క్యారెట్ 38, గోబి పువ్వు 25, దొండకాయ 33, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 43, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 23, కంద 55, ఉల్లి పొరక 28, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడి కాయ 30, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 8-10, పచ్చిబఠాణి 125, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింత పండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

జాతీయ సమైక్యత దినోత్సవం



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భవనంపై జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిన సెప్టెంబరు 17ను బీఆర్‌ఎస్ జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపుకుంది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జాతీయజెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్‌లు జూపల్లి సత్యనారాయణ, ముద్దం నరసింహయాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, మందాడి శ్రీనివాసరావు, మహేశ్వరిశ్రీహరి, పగుడాల శిరీష బాబురావు తదితరులు పాల్గొన్నారు.



మూసాపేటలో జాతీయ సమైక్యత దినోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్‌తో బీఆర్‌ఎస్ నాయకులు

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బాలానగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందజేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఉదయం బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై కూకట్‌పల్లి జోన్ డీఎం అండ్ హెచ్‌వో డా.స్వరాజ్యలక్ష్మి, బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.పద్మావతితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డా.రవీంద్రబాబు(డెంటల్), డా.ప్రీతిరెడ్డి(గైనిక్) వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. స్వరాజ్యలక్ష్మి, డా. పద్మావతి మాట్లాడుతూ.. బుధవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 95 మంది మహిళలు, 60 మంది దంత సమస్యల రోగులు, 30 మంది డయాబెటీస్, 30 మంది హైపర్ టెన్షన్ రోగులకు వైద్య పరీక్షలు చేశామన్నారు. ఈ నెల 19న పిల్లల వైద్య శిబిరం, 22న జనరల్ ఫిజీషియన్, 26న చర్మవ్యాధులు, లైంగిక వ్యాధులు, కుష్టు వ్యాధి రోగుల శిబిరం, 27న చెవి ముక్కు సమస్యలపై వైద్య శిబిరం ఉంటుదన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డితో డా.స్వరాజ్యలక్ష్మి, డా.పద్మావతి



ఆక్రమణలు తొలగించిన అనంతరం హైడ్రా ఏర్పాటు చేసిన బోర్డు

పార్కుల్లో

ఆక్రమణల కూల్చివేత

రూ. 16 కోట్ల విలువైన భూమికి విముక్తి

హైదరాబాద్ సిటీ, అల్లాపూర్, మియాపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పార్కులు, ప్రజావసరాలకు కేటాయించిన స్థలాల్లో ఆక్రమణలను హైడ్రా బుధవారం కూల్చివేసింది. ఆయా స్థలాల విలువ రూ.16 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మేడ్చల్ - మల్కాజిగిరి మూసాపేట సర్కిల్ పరిధిలోని సనత్‌నగర్ కోపరేటివ్ సొసైటీకి (ప్రస్తుతం మోతీనగర్ కో- ఆపరేటివ్) చెందిన లే ఔట్‌లో వెయ్యి గజాల పార్కు స్థలాన్ని కాపాడింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుపై స్పందించి ఆక్రమణలను తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసింది.

మదీనాగూడలో 600 గజాల స్థలం

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని మదీనగూడ విలేజ్ పార్కులో ప్రజావసరాలకు కేటాయించిన 600 గజాల స్థలాన్ని హైడ్రా కాపాడింది. శ్రీ అభయాంజనేయ వెల్ఫేర్ అసోషియేషన్ ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో హైడ్రా పరిశీలించింది. గోశాల పేరుతో కొంత భాగం, పిండి గిర్నీ కోసం కొన్ని కబ్జా చేశారు. గోశాలలో ఉన్న ఆవులను ఇస్కాన్ టెంపుల్ వారికి అప్పగించి అక్కడి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. గోశాలను కూల్చివేయడాన్ని హిందూ ధార్మిక సంస్థలు ఖండించాయి. దేవాలయాన్ని ఆనుకొని ఏర్పాటైన గోశాలను ఎలా కూల్చివేస్తారంటూ పలువురు హైడ్రా తీరును ప్రశ్నించారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించాలి



కార్పొరేటర్‌లతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపఎన్నికపై కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్పొరేటర్‌లు, ముఖ్యనాయకులతో సమావేశమైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్ల పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, నాటి బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించాలన్నారు.



విశ్వకర్మ భగవాన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు



పూజల్లో పాల్గొన్న బండి రమేష్



బాలానగర్‌లో విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ఘనంగా విశ్వకర్మ జయంతి

బాలానగర్/ఓల్డుబోయినపల్లి/ఫతేనగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జయంతి వేడుకలను బాలానగర్, ఓల్డుబోయినపల్లి, ఫతేనగర్ డివిజన్‌లలోని విశ్వకర్ములు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బాలానగర్ డివిజన్‌లో జయరాములుచారి, బాలకృష్ణచారి, మొనప్పచారి ఆధ్వర్యంలో జరిగిన విశ్వకర్మ పూజల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. పూజల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యేను, కార్పొరేటర్‌ను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఫతేనగర్ డివిజన్ షిర్డి సాయిబాబా ఆలయంలో విశ్వకర్మ సేవా సమితి నిర్వాహకులు కాశరెడ్డప్పచారి ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి పూజల్లో ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ పాల్గొన్నారు. ఓల్డుబోయినపల్లిలో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతియాదవ్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



హెచ్ఏఎల్ టౌన్‌షిప్‌లో జరిగిన విశ్వకర్మ పూజల్లో పాల్గొన్న హెచ్ఏఎల్ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బుధవారం విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు, మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్ హాజరయ్యారు. విశ్వనాథునిడిని దర్శించుకొని అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరై విశ్వకర్మ భగవాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.



షిర్డీ సాయిబాబా ఆలయంలో విశ్వకర్మ పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు



పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌తో సంఘం సభ్యులు

ఉపాధ్యాయులకు సన్మానం



సన్మాన గ్రహీతలతో మండల విద్యాధికారి హరిచందర్

బాలానగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని బాలానగర్ మండల విద్యాధికారి హరిచందర్ అన్నారు. బాలానగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొని మండల స్థాయిలో ఎంపికైన 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందించారు.

ఘనంగా సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం

హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్, ఏఎంసీ చైర్మన్ పుష్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న బండి రమేష్



రక్తదాన శిబిరంలో పాల్గొన్న రవికుమార్‌యాదవ్, రాధాకృష్ణయాదవ్

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

గచ్చిబౌలి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం వేడుకలు శేరిలింగంపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణయాదవ్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రపంచ దేశాల అగ్రభాగాన భారత దేశాన్ని నిలిపిన ఘనత మోదీదని కొనియాడారు. ఆయన తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాలు ఆయన పాలనాదక్షతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో అభిషేక్, సుమన్, ఆదేశ్, అభిషేక్, విశాల్, సుభాష్, విమల్, రాహుల్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

గచ్చిబౌలి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. పలువురు అబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నల్లగండ్లలోని పార్టీ కార్యాలయంలో పది మందికి ఒక్కొక్కరికి రూ.2.40లక్షల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న బండి రమేష్

ఘనంగా సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం

హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్, ఏఎంసీ చైర్మన్ పుష్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాపిరెడ్డినగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందానగర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డినగర్‌లోని బ్రహ్మంగారి దేవాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమాలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం కాలనీ వీధుల్లో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

హైదరనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు సురభి రమేష్‌రావు, విశ్వకర్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ హాజరయ్యారు.



కార్పొరేటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించాలి

కూకట్‌పల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపన్నికపై కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్పొరేటర్‌లు, ముఖ్యనాయకులతో సమావేశమైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్ల పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, నాటి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించాలన్నారు.

రెండేళ్లయినా ప్రారంభం కాని పనులు

రూ.98 లక్షల విలువైన పనులకు గతంలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ

నేటికీ ప్రారంభం కాని పనులు

పట్టించుకోని అధికారులు

హఫీజ్‌పేట్ శ్మశానవాటికలో ముందుకు సాగని అభివృద్ధి పనులు

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్‌పేట్‌లో ఉన్న శ్మశానవాటికలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ రూ.98 లక్షల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన పనులకు రెండేళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. అయితే ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. పెండింగ్ పనులను ప్రారంభించాలని స్థానికులు చందానగర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు అంటున్నారు.

చేపట్టాల్సిన పనులు..

హఫీజ్‌పేట గ్రామంలోని శ్మశానవాటిక రెండు ఎకరాల స్థలంలో ఉంది. గతంలో కొంత వరకు ప్రహరీ నిర్మించగా, మిగిలిన నిర్మాణం పూర్తిచేయాల్సి ఉంది. వరద నీరు, డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేందుకు భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలి. మరుగుదోడ్లకు మరమ్మతులు చేయాలి. దహన సంస్కరణల కోసం కట్ట నిర్మించాలి. శ్మశానవాటిక ప్రధాన ద్వారానికి గేట్ ఏర్పాటు చేయాలి. ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలి. శ్మశానవాటికలో కనీస వసతుల కల్పనకు రెండేళ్ల క్రితం నిధులు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ సైతం పూర్తయినా పనులను ప్రారంభించడం లేదు.



అధ్వానంగా ఉన్న శ్మశానవాటికలోకి వెళ్లే రోడ్డు



శంకుస్థాపన సమయంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం

త్వరలో పనులు ప్రారంభిస్తాం

హఫీజ్‌పేట్ శ్మశానవాటికలో అభివృద్ధి పనులు ప్రారంభం కాని విషయం నిజమే. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ అనారోగ్యానికి గురి కావడంతో నిర్మాణ పనులకు ఆటంకం ఎదురైంది. వర్షాలు తగ్గుముఖం పట్టగానే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తాం.

– డీఈఈ శ్రీదేవి, చందానగర్ సర్కిల్



అక్రమణలు తొలగించిన అనంతరం హైడ్రా ఏర్పాటు చేసిన బోర్డు

పార్కుల్లో ఆక్రమణల కూల్చివేత

రూ.16 కోట్ల విలువైన భూమికి విముక్తి

హైదరాబాద్ సిటీ/ అల్లాపూర్/ మియాపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పార్కులు, ప్రజావసరాలకు కేటాయించిన స్థలాల్లో ఆక్రమణలను హైడ్రా బుధవారం కూల్చివేసింది. ఆయా స్థలాల విలువ రూ.16 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి మూసాపేట సర్కిల్ పరిధిలో సనత్‌నగర్ కోపరేటివ్ సొసైటీకి (ప్రస్తుతం మోతీనగర్ కో- ఆపరేటివ్) చెందిన లే ఔట్‌లో వెయ్యి గజాల పార్కు స్థలాన్ని కాపాడింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుపై స్పందించి ఆక్రమణలను తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసింది.

మదీనాగూడలో 600 గజాల స్థలం

శేరిలింగంపల్లి మండలంలోని మదీనగూడ పార్కులో 600 గజాల స్థలాన్ని హైడ్రా కాపాడింది. అభయాంజనేయ వెల్ఫేర్ అసోషియేషన్ ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా పరిశీలించింది. గోశాల పేరుతో కొంత భాగం, పిండి గిర్నీ కోసం కాస్త కబ్జా చేశారు. గోశాలలో ఉన్న ఆవులను ఇస్కాన్ టెంపుల్ వారికి అప్పగించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. గోశాలను కూల్చివేయడాన్ని హిందూ ధార్మిక సంస్థలు ఖండించాయి. ఆలయాన్ని ఆనుకొని ఏర్పాటైన గోశాలను ఎలా కూల్చివేస్తారంటూ పలువురు ప్రశ్నించారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ అవినాష్ మహంతి

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తన కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం నాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన దశకు పరివర్తనం చెందిన రోజున ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, రమేష్, గోపాల్, క్యాటరింగ్ శ్రీను, లింగం తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో..

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన దినోత్సవాన్ని గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి ప్రజాపాలన దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేస్తూ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహాల వివరాలు నమోదు చేసుకోవాలి

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించే నిర్వాహకులు తమ ప్రాంతాల్లోని మండపాల వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఓ ప్రకటనలో సూచించారు. https://policeportal.tspolice.gov.in/index.htm వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు.



ఫొటో ఎక్స్‌పో-2025 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ సుభాష్‌చంద్రబోస్‌నగర్ కాలనీ వాసులు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులు పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎర్రగడ్డ శ్రీనివాస్‌యాదవ్, సాంబశివరావు, రాములుయాదవ్, సత్యం, భుజంగం, అప్పలరాజు, ముక్తార్, నర్సింహ, కృష్ణయాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ..

కూకట్‌పల్లి ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్, మియాపూర్ ఫొటో అండ్ వీడియోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఫొటో ఎక్స్‌పో-2025 పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. సభ్యులు రాజిరెడ్డి, విజయ్ దుర్గాప్రసాద్, హన్మంత్‌రెడ్డి, కృష్ణారావు, సత్యం, హర్ష, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



హైదర్‌నగర్ నుంచి పరేడ్ గ్రౌండ్ సభకు తరలివెళ్తున్న బీజేపీ శ్రేణులు



పాపిరెడ్డినగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన రాజుశెట్టి

విమోచన వేడుకలకు తరలిన బీజేపీ శ్రేణులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవాలకు హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎన్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణాకు మాత్రం నిజాం రాచరికం నుంచి విముక్తి లభించలేదన్నారు. రజాకర్ల దాష్టికానికి తెలంగాణ మొత్తం శవాల గుట్టలుగా మారిందన్నారు. ఆ సమయంలో అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ప్రారంభించి నిజాం నియంత పాలన నుంచి విముక్తి కలిగించారన్నారు.

పాపిరెడ్డినగర్‌లో..

మియాపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రాజుశెట్టి ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన అమరవీరులను స్మరిస్తూ నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఏసీపీ శ్రీధర్

చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరి అరెస్ట్

రాయదుర్గం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరిని గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 4.8గ్రాముల గోల్డ్, బైక్, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకుని జైలుకు తరలించారు. బుధవారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ వివరాలు వెల్లడించారు. సెప్టెంబరు 15న అమెజాన్ ఉద్యోగిని రేలా గౌడ్ ఆఫీస్ గేటు నెంబర్ 5వద్ద క్యాబ్ కోసం ఎదురుచూస్తుంది. అదే సమయంలో అటుగా చిక్కుల నరేందర్(24) వచ్చి ఆమెతో పరిచయం పెంచుకుని ఉద్యోగం గురించి చర్చించి బ్రాస్‌లెట్‌ను లాక్కొని గేటు నెంబర్ 6 వద్ద ఉన్న కాచిగూడకు చెందిన అన్నవరం ఆశీష్‌కుమార్(24)తో కలిసి బైక్‌పై పారిపోయాడు. వెంటనే యువతి 100కు కాల్ చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి బుధవారం గచ్చిబౌలిలో వారిని అదుపులోకి తీసుకున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

హైదర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ జీఆర్‌టీ జ్యువెలర్స్ వద్ద సుమారు 30 సంవత్సరాల వయసున్న వ్యక్తి మృతి చెంది ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద నిలిచిన వరద నీరు



వర్షంలో తడుస్తూ చిన్నారులతో కలిసి వెళ్తున్న ఓ కుటుంబం

భారీ వర్షం.. స్తంభించిన ట్రాఫిక్

రాయదుర్గం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. నియోజకవర్గంలోని మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, లింగంపల్లి, రాయదుర్గం, మాదాపూర్, కొండాపూర్, హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఏ రహదారి చూసినా చెరువులను తలపించింది. దీంతో రోడ్డుపై రాకపోకలు సాగించలేక ద్విచక్ర వాహనదారులు, బస్సులు, కార్లు ఫ్లైఓవర్ల కింద ఉండిపోయాయి. దీంతో ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఎక్కడ ఏ గుంత ఉందో కనిపించక వాహనదారులు నానా అవస్థలు పడ్డారు. ఉద్యోగులు విధులు ముగించుకుని, విద్యార్థులు కళాశాలలు, పాఠశాలల నుంచి ఇళ్లకు చేరే సమయం కావడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



రోడ్డుపై నిలిచిన వరద నీరు

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?

- అడుగులోతు గుంటలు, ఇసుక మేటలు
- అదుపుతప్పి పడిపోతున్న వాహనదారులు
- గాజులరామారం డివిజన్‌లో రోడ్ల పరిస్థితి ఇదీ!

గాజులరామారం,సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్లపై అడుగులోతు గుంతలతో ప్రయాణికులు నరక యాతన అనుభవిస్తున్నారు. గాజులరామారం డివిజన్‌లోని కైసర్ నగర్ ప్రధాన రోడ్డు నుంచి మొదలుకొని దేవేందర్‌నగర్, మహాదేవపురం, కైలాస్‌హిల్స్ వరకు రోడ్లు అధ్వానంగా మారాయి. వర్షం వచ్చిందంటే ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. గుంతలను పూడ్చాలని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. దీంతో ప్రమాదాలు జరగకుండా స్థానికులు రోడ్లపై ఉన్న గుంతల చుట్టూ పెద్ద బండ రాళ్లను అడ్డుగా పెట్టారు. ముఖ్యంగా కైసర్‌నగర్ ప్రధాన రోడ్డు, మహాదేవపురం వినాయక ఆలయ సమీపంలో ఉన్న రోడ్డు , రావినారాయణరెడ్డినగర్ మూలమలుపులో పరిస్థితి తీవ్రంగా ఉంది. దీనికి తోడు దేవేందర్‌నగర్‌లోని కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం ముందు ఉన్న రోడ్డులో మ్యాన్ హోల్‌పై రెండు నెలలుగా మూత లేక ప్రమాదకరంగా ఉన్నా.. ఏ ఒక్క అధికారి ఇంత వరకూ పట్టించుకోవడం లేదు.

- ఇటీవల కురుస్తున్న వర్షాలకు అన్ని రోడ్లపై వరద పారి ఇసుక మేలు వేసి గుంతల్లో చేరడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.



గుంతలమయంగా ఉన్న మహాదేవపురం ఆంజనేయ స్వామి ఆలయం రోడ్డు



కైసర్‌నగర్ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై రాళ్లను అడ్డు పెట్టిన స్థానికులు

గుంతలను పూడ్చడానికి అధికారులు లక్షల రూపాయలు ఖర్చు చేసి మాన్‌సూన్ బృందాన్ని అందుబాటులోకి తెచ్చారు. అయితే, వారు తూతూ మంత్రంగా గుంతలను పూడ్చి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో గుంతలను పూడ్చిన రెండు రోజులకే పరిస్థితి యథాస్థితికి వస్తోంది. అధికారులకు గుంతలను పూడ్చాలని స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గుంతలను పూడ్చి ప్రజలు ఇబ్బంది లేకుండా రోడ్లపై గుంతలను పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

రాత్రిపూట ప్రమాదాలు



రోడ్లపై ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అధికారులకు ఈ గుంతలను పూడ్చాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. రాత్రి వేళలో ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు.

- దుగ్యాల ప్రసాద్, మహాదేవపురం



సోదాల్లో ఓ ఇంట్లో వారి వివరాలు తెలుసుకుంటున్న ఏసీపీ నరేష్‌రెడ్డి

రామిరెడ్డినగర్‌లో కార్డెన్ సెర్చ్

జీడిమెట్ల,సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామిరెడ్డినగర్‌లో బుధవారం రాత్రి బాలానగర్ జోన్ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. బిహార్, ఉత్తరప్రదేశ్, ఒడిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన కార్మికులు రామిరెడ్డినగర్‌లో పెద్ద సంఖ్యలో జీవిస్తున్నారు. సాధారణ ప్రజల్లో ఆత్మస్థైర్యం పెంచడానికే ఈ ఆపరేషన్ నిర్వహించామని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. మొత్తం 1300 ఇళ్లలో పోలీసులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా ఐదుగురు రౌడీషీటర్లు, ఇద్దరు పాతనేరస్తులను గుర్తించారు. 16 గ్యాస్ సిలిండర్లు, మద్యం. పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు ఏసీపీలు, 10 మంది ఇన్‌స్పెక్టర్లు, 25 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 260 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గడువులోపు ఆస్తి పన్ను చెల్లించండి: డీసీ

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆస్తి పన్ను వసూళ్లలో భాగంగా బుధవారం ఆయన ప్రజలకు ఆస్తి పన్ను చెల్లింపు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. దీంతో కొందరు ముందుకు వచ్చి పెండింగ్‌లో ఉన్న పన్నును చెక్కు రూపంలో చెల్లించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ నర్సింహ మాట్లాడుతూ, ప్రతి ఇంటి యజమాని గడువు లోపు ఆస్తి పన్ను చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాన్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రవిశంకర్ దకోజు తదితరులు

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

- మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన 'ర్యాన్ ఇంటర్నేషనల్'

హైదరాబాద్ సిటీ , సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): యువతకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించటంతో పాటుగా దానిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను తెలుపుతూ రోటరీ క్లబ్‌తో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ర్యాన్ ఇంటర్నేషన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ప్రారంభించింది. కొండాపూర్, కొంపల్లి, గండి మైసమ్మల్లోని ర్యాన్ పాఠశాలల ఆవరణల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని బెంగళూరు అర్బర్స్ ప్రెసిడెంట్, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రవిశంకర్ దకోజు ప్రారంభించారు. 'ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటండి' అంటూ చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా మామిడి, నేరేడు, పనస, జామ , రోజ్ ఆపిల్ వంటి జాతులకు చెందిన 900లకు పైగా మొక్కలను రోటేరియన్లు, ర్యాన్ విద్యార్థులు నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్‌వీ రాంప్రసాద్, మియాపూర్ టీమ్ సభ్యులు ప్రసాద్ పాండూరి, నీల్ మైఖేల్, ర్యాన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ ఏఏఫ్ పింటో తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ స్థలంలో రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోండి: బీజేపీ

నిజాంపేట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి గ్రామంలో ఆకృతి కన్‌స్ట్రక్షన్ వద్ద ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వేసిన రోడ్డును తొలగించడంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ కార్పొరేషన్ బీజేపీ నాయకులు అరుణ్‌రావు, ముఖేష్, రవీందర్ బాచుపల్లి మండల తహసీల్దార్ పూల్‌సింగ్‌సింగ్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆకృతి కన్‌స్ట్రక్షన్ వారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని రోడ్డు వేసుకో వడంతో పాటు, అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి, మట్టి పోసి లెవల్ చేసుకున్నారని తెలిపారు. ఈ విషయంపై సదరు కన్‌స్ట్రక్షన్ కంపెనీపై కేసు నమోదు చేయించి, తొలగించిన బోర్డును తిరిగి ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించాలని తహ సీల్దార్‌ను కోరారు. కాగా, వెంటనే స్పందించిన తహసీల్దార్.. ప్రభుత్వ స్థలంలో రోడ్డు వేసిన వారిపై కేసు నమోదు చేయించి, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ఐని ఆదేశించారని బీజేపీ నాయకులు తెలిపారు.



ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి

కుత్బుల్లాపూర్‌లో పద్మానగర్ ఫేజ్-2లో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు కడియాల రామాచారి, ప్రధానకార్యదర్శి శ్రీనివాసాచారి, వెంకటరమ్యాచారి, నాగేశ్వరాచారి, నాగేశ్వరాచారి, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి)



జగద్గిరిగుట్టలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరిగిన పూజల్లో మల్కాజిగి ఎంపీ ఈటల రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా రూపొందించిన ఈటల చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు.

-జీడిమెట్ల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి)



జీడిమెట్ల గ్రామంలో వెన్నెలగడ్డ చెరువు సమీపంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి పాల్గొన్నారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రాజు, కృష్ణమాచారి, శ్రీనివాస్, సంతోష్, ప్రతాప్, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి)

'ప్రజాపాలన దినోత్సవం'



కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ఆవరణలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహలు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- (కుత్బుల్లాపూర్, ఆంధ్రజ్యోతి)



ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా దుండిగల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురువేసిన కమిషనర్ వెంకటేశ్వర నాయక్, దుండిగల్ తహసీల్దార్ మతిన్ తదితరులు



గాజులరామారం ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్లో విద్యార్థులతో కలిసి జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సాంటిరెడ్డి పున్నారెడ్డి తదితరులు

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిజాం నియంతృత్వ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారత సమాఖ్యలో విలీనమైంది. ఈ చారిత్రక సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 17న వేడుకలు జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఈ వేడుకను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించగా, బీజేపీ తెలంగాణ విమోచన దినోత్సవంగా, బీఆర్ఎస్ జాతీయ సమైక్య దినోత్సవంగా జరుపుకున్నాయి. జాతీయ జెండాను ఎగురవేసి మహాత్మాగాంధీ, సర్దార్ వల్లబాయ్‌పటేల్, నెహ్రూతో పాటు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి అమరులైన వీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఆయా పార్టీల నాయకులు నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.



తెలంగాణ విమోజన దినోత్సవం సందర్భంగా గాజులరామారం శ్రీరామ్‌నగర్-ఏలో బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగుర వేశారు. నాయకులు నరేష్ గౌడ్, సాయినాథ్‌నేత, రేవతీరెడ్డి, సునీల్‌పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

- (గాజులరామారం- ఆంధ్రజ్యోతి) :



జాతీయ సమైక్యతా దినోత్సం...

గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, తదితరులు



గండిమైసమ్మ చౌరస్తాలోని బీజేపీ నాయకులు తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని జరుపుకున్నారు. బుధవారం పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచనా దినోత్సవ కార్యక్రమానికి నాయకులు తరలి వెళ్లారు. మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వరాచారి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనె మల్లారెడ్డి, సీతారామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-(గాజులరామారం -ఆంధ్రజ్యోతి)



కొంపల్లిలోని బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను పట్టణ అధ్యక్షుడు సతీష్‌సాగర్, రాజిరెడ్డి , శివాజీ, నర్సింహులు, కార్యకర్తలు



అయోధ్యనగర్‌లో జెండా ఎగుర వేసి, వందనం చేస్తున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి



ప్రగతినగర్‌లో జాతీయ జెండాను ఎగుర వేసిన బీజేపీ అధ్యక్షుడు నరేంద్రచౌదరి, జిల్లా నాయకుడు డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, శ్రీధర్‌బాబు తదితరులు



నిజాంపేట సప్తపది గార్డెన్ ముందు ....



బాచుపల్లి రోడ్డులో మోకాలు లోతు నీటిలో వస్తున్న వాహనదారులు

నిజాంపేటలో దంచికొట్టిన వాన

- రోడ్లపై మోకాలులోతు చేరిన నీరు
- రాకపోకలకు వాహనదారుల అవస్థలు

నిజాంపేట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మొత్తం కేవలం చిరు జల్లు మాత్రమే పడగా, హద్దు పెట్టిన మాదిరిగా నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట ప్రాంతాల్లో మాత్రం వాన దంచికొట్టింది. అనుకోకుండా ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఈ రెండు గ్రామాల ప్రధాన రోడ్లపై మోకాలు నీరు వరదలా ప్రవహించడంతో రాకపోకలు సాగించేందుకు ఆటోవాలాలు, ద్విచక్ర వాహనదారులు నానా ఇబ్బందులకు గురయ్యారు.



వర్షంలో చిన్నారులను స్కూల్ నుంచి స్కూటీపై ఇంటికి తీసుకెళ్తున్న మహిళ



బాచుపల్లి గ్రామ రోడ్డులో కురుస్తున్న వర్షం



గొడుగు వేసుకొని వెళ్తున్న మహిళ

ప్రభుత్వ పాఠశాల సందర్శన



జీడిమెట్ల డివిజన్‌లోని వెన్నెల గడ్డ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విద్యాకమిషన్ సభ్యురాలు కందాడి జ్యోస్నా శివారెడ్డి, కుత్బుల్లాపూర్ మండల ఎంఈఓ జెమినీ కుమారి, ఎంఎల్ఓ రమేష్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని వంటగదిని, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, సీసీ ఆర్ నిధులతో స్కూల్‌ను ఎలా అభివృద్ధి చేశా రని ఎంఈఓను ఆమె అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

గాజులరామారం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ మహాదేవపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి పరిశీలించారు. త్వరగా పనులను పూర్తి చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రసాద్, రామచంద్రారెడ్డి, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం: హన్మంత్ రెడ్డి

జీడిమెట్ల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ అపురూపాకాలనీలోని ప్రధాన రహదారిలో రూ. 13 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సోమన్నగారి శ్రీధర్‌రెడ్డి, హరికిరణ్‌పటేల్, తిప్పారెడ్డి, రమణ పాల్గొన్నారు.

అల్యూమినియం గోదాంలో అగ్నిప్రమాదం

జీడిమెట్ల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతం గంపలబస్తీలోని ఓ అల్యూమినియం గోదాంలో బుధవారం సాయంత్రం స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను అదుపు చేయడంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. గంపలబస్తీలో స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి అక్రమంగా అల్యూమినయం స్క్రాప్ గోదాం నిర్వహిస్తున్నాడు. అల్యూమినియంను కరిగించి విక్రయిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో మంటలు వ్యాపించాయి. స్థానికులు జీడిమెట్ల ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, వారు వచ్చి మంటలను ఆర్పివేశారు.